వైఎస్ఆర్
కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 22 ఏప్రిల్ 2026






### జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దొంగతనాల నిర్మూలనకు

# అవగాహన కల్పిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఏఎస్పీ విబుకృష్ణ పర్యవేక్షణలో ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలోని ప్రాంతాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం వన్‌టౌన్ పరిధిలోని ఈశ్వర్‌రెడ్డినగర్‌లో స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఎస్సై మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు సమీప పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బంగారు, వెండి, తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. ఇతర ఊర్లకు వెళ్లేటప్పుడు పోలీసు శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను సద్వినియోగం చేసుకోవా లన్నారు. మహిళలు, బహిరంగ ప్రదేశాలలో వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చోరీల నిరోధానికి వీలైన వారు ఇంటి వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఎస్సై శ్రీనివవాసులు తెలిపారు.

# 25న శ్రీ సీతమ్మవారి జయంతి మహోత్సవం

### దేవుని కడపలో ఈ నెల 29 నుండి మే 1 వరకు తెప్పోత్సవాలు



ఒంటిమిట్ట కోదండ రామాలయం



.దేవుని కడప వెంకటేశ్వర స్వామి ఆలయం

**రాజంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈనెల 25న సీతమ్మ తల్లి జయంతి మహో త్సవాలు నిర్వహించేందుకు టిటిడి నిర్ణయం తీసుకోంది. అలాగే ఈ నెల 29 నుండి మే 1 వరకు దేవుని కడపలో తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు టిటిడి ప్రకటించింది.కడప జిల్లా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 29 నుండి మే 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారు, అమ్మవారు ఆలయ పుష్కరిణిలో ప్రతి రోజు సా యంత్రం 6 గంటలకు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఏప్రిల్ 29 – శ్రీ కృష్ణ సమేత గోదాదేవి 30 – శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి మే 1 – శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి చెప్పోత్సవంలో విహరిస్తారు.ఈ మూడు రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు.అదేవిధంగా, టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వ ర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వా మి ఆలయంలో ఏప్రిల్ 25వ తేదీన శ్రీ సీతమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నారు. శనివారం సాయంత్రం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు పలు వైదిక కార్యక్రమా లను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కార్యక్రమాలు ఆలయ ప్రదక్షిణతో ప్రారంభమై, భగవత్ అనుజ్ఞ, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి విశేష ఆరాధన, అమ్మవారికి వసంతిక పూజ, సహస్రనామార్చన భక్తిశ్రద్ధలతో సాగుతాయి.అనంతరం నివేదన, మహా మంగళహారతి, వేదస్వస్తి, సాత్తుమొర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ పుణ్యదినాన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతమ్మవారి అనుగ్రహం, కృపాకటాక్షాలను పొందాలని టిటిడి ఆకాంక్షిస్తోంది.

### కరువు నివారణకు ప్రకృతి వ్యవసాయ

# సిబ్బందికి సమగ్ర శిక్షణ



**కడప ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలోని IGGAARL కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మూడు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీ ఎస్. వి. ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన నైపుణ్యాలను ఈ శిక్షణ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఐసీఆర్‌పీలకు ఇచ్చిన శిక్షణ ద్వారా, వారు తమ గ్రామాల్లో రైతులకు మార్గనిర్దేశం చేసి పంటల సరళిని మార్పు చేసుకునే విధానాలు, తగిన మోడళ్లను అమలు చేసే పద్ధతులను వివరించనున్నట్లు చెప్పారు.రైతుల బీడు భూముల్లో నష్టాలను తగ్గించే విధంగా సరైన మోడళ్ల ఎంపిక, అమలు పద్ధతులపై సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. ముఖ్యంగా "హాఫ్ మూన్ మోడల్" అమలు ద్వారా వర్షపు నీటి సంరక్షణతో పాటు, పంటల ఉత్పాదకతను పెంచే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ మోడల్‌ను అమలు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనపు ప్రయోజనాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా, పీఎండీఎస్ విత్తనాల వినియోగం ప్రకృతి వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి రైతు తప్పనిసరిగా ఈ విత్తనాలను ఉపయో గించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిపిఎం శ్రీమతి వసంతకుమారి, ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి, ట్రైనర్స్ మేరీ, చంద్రమోలేశ్వర్ రెడ్డి, సిబ్బంది సునీల్, రాధ, వెంకటరామిరెడ్డి, వీరనారా యణ, గంగిరెడ్డి, చంద్రమ్మ, నూర్జహాత్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# యూరేనియం నిర్వాసితుల నియామకాల్లో పక్షపాతం వద్దు

**అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించాలి**

**పారదర్శక జాబితా ఆధారంగానే నియామకాలు చేపట్టాలి**

**కొట్టాల గ్రామ తరలింపుపై స్పష్టత ఇవ్వాలి**

**నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి**

**పులివెందుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

యురేనియం ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని టీడీపీ నాయకుడు బీటెక్ రవి పేర్కొన్నారు.మంగళవారం ఆర్డీఓ కార్యా లయం నందు యురేనియం సమస్యల గురించి బిటెక్ రవి ఆర్డీవో తో చర్చించారు. అర్హులైన ప్రతి నిర్వా సిత కుటుంబానికి నిబంధనల ప్రకారం తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యూసీఐఎల్‌లో జరుగుతున్న నియామకాల్లో పక్షపాతం చోటుచేసుకుంటోందని ఆరోపించిన ఆయన, కొం తమంది అధికారులు రాజకీయ ప్రభావంతో ఒకే వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. గతంలో జరిగిన అన్యాయాలను పునరావృతం చేయకుండా, పారదర్శక విధానాన్ని అనుసరిం చాలని సూచించారు. ఈ సందర్భంగా పులివెందుల ఆర్డీఓను కలిసి సమస్యపై దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్వహించే గ్రీవెన్స్‌లో నమోదైన అర్హుల జాబితాను ఆధారంగా తీసు కుని మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని, అప్పటి వరకు ఎలాంటి నియామకాలు నిలిపివేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.అధికారులు పాత పద్ధతులను విరమించి, ప్రభుత్వ నిబం ధనలకు కట్టుబడి పనిచేయాలని హెచ్చరించిన ఆయన, నియమాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఇక యూరేనియం ప్రభావంతో నష్టపోతున్న కొట్టాల గ్రామ ప్రజల సమస్యలను ప్రస్తా విస్తూ, గ్రామ తరలింపుపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని, నిర్వాసితులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరేనియం ప్రాజెక్టు నేపథ్యంలో భూ నిర్వాసితుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు.



యురేనియం బాధితుల సమస్యల గురించి ఆర్డీవో తో చర్చిస్తున్న దృశ్యం

### ప్రతిభకు ప్రోత్సాహం ...

# టౌన్ టాపర్ కు నగదు పురస్కారం

**ఇంటర్మీడియట్ టౌన్ ఫస్ట్ సాధించిన చక్రధర్ ను సన్మానించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జీ.వీ సుబ్బారెడ్డి**



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో బద్వేల్ పట్టణంలో ప్రథమ స్థానం సాధించిన గౌతమ్ జూనియర్ కళాశాల విద్యార్థి రెడ్డివారి చక్రధర్ (988/1000)ను డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, జీ,వి సుబ్బారెడ్డి ఇరువురు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విజయానికి కారకులైన గౌతమ్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు వెంకటరామయ్య, రంగలక్ష్మమ్మలను అభినందించారు. చక్రధర్ భవిష్యత్తులో మరె న్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా జీ,వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఇంటర్ సెకండియర్ లో బద్వేల్ టౌన్ ఫస్ట్ టాపర్గా మంచి మార్కులు సాధించిన విద్యార్థి చక్రధర్‌కు ప్రోత్సాహంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశా రు. అలాగే, చక్రధర్ తమ స్వగ్రామమైన బోవీళ్లవారి పల్లెకు చెందినవాడిగా ఉండటం ఎంతో గర్వకా రణమని పేర్కొన్నారు. చక్రధర్ ఉన్నత చదువులు బాగా చదివి మరిన్ని విజయాలు సాధించి మన ప్రాం తానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటున్నామన్నారు, కృషి ఉంటే మనుషులు రుషులవుతారని మహాపురుషులవుతారని నీ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు, అనంతరం చిన్నారిని శాలువాత సత్కరించి నగదు పురస్కారాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

### పులివెందులలో చిరుధాన్యాల

# ప్రాసెసింగ్‌పై అవగాహన

**పరిశ్రమ సందర్శనతో యువతలో నైపుణ్యాభివృద్ధి**

**పులివెందుల, ఏప్రిల్ 21, ప్రభాత వార్త :**

పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో "చిరుధాన్యాల ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్యాభివృద్ధి మరియు ఆహార రంగంలో వ్యవస్థాపకతపై అవగాహన" అనే అంశంపై పరిశ్రమ సంద ర్శన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఐ.సి.ఏ.ఆర్. షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక ప్రాజెక్ట్‌లో భాగంగా మూడవ గ్రూప్‌కు చెందిన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల, వేంపల్లె మండలాల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ యువత, రైతులను కడపలోని యాంపుల్ ఫుడ్స్ పరిశ్రమకు తీసుకెళ్లి ఆహార ప్రాసెసింగ్ విధానాలు, విలువ జోడింపు ఉత్పత్తుల తయారీ, నిల్వ పద్ధతులు, ప్యాకేజింగ్‌పై ప్రత్యక్ష అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు స్వంత సంస్థలు ప్రారంభించే విధానం, వ్యాపార అవకాశాలు, ఎదురయ్యే సవాళ్లను అధిగమించే మార్గాలపై నిపు ణులు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ జోడింపు ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. యాంపుల్ ఫుడ్స్ అధినేత శ్రీ ప్రేమానంద్ తన పరిశ్ర మను అభివృద్ధి చేయడంలో ఎదుర్కొన్న అనుభవాలను పంచుకుంటూ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని పాల్గొన్న వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు ఎన్.వి. సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు ఉస్మాన్, సిసింద్ర, హర్షవర్ధన్, మారుతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



ఆహార పదార్థాల ప్రాసెసింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# జగన్ పర్యటనకు ప్రజల భారీ స్పందన

**సమైక్యంగా న్యాయపోరా టానికి జగన్ పిలుపు**

**ఆలస్యంగా చేరుకున్నా తగ్గని అభిమానుల రద్దీ**

**జిల్లా సమస్యలపై ముఖ్య నేతలతో సమీక్ష**

**పులివెందుల ఏప్రిల్ 21 ప్రభాత వార్త :**



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అ ధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల మూడు రోజుల పర్యట నలో భాగంగా మంగళవారం సా యంత్రం పట్టణానికి చేరుకున్నారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా సాయంత్రం 3:30 గంటల కు రావాల్సి ఉండగా, సుమారు మూడు గంటల ఆలస్యంగా చేరుకు న్నప్పటికీ, ఆయనను కలుసుకోవడా నికి రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు తరలివచ్చారు. భాకరాపురం హెలి ప్యాడ్ నుంచి క్యాంపు కార్యాల యానికి చేరుకున్న జగన్‌కు కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. క్యాంపు కార్యాల యం వద్ద ప్రజలతో జనసంద్రం నెలకొంది. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకు న్నారు. క్యాంప్ కార్యాలయం వద్ద అభిమానులకు ప్రజలకు రెండు చేతులు జోడించి అభివాదం చేశారు.ప్రజా దర్బార్‌లో పాల్గొన్న సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలపై సమైక్యంగా న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, కొద్దిరోజులు ఓపిక పట్టాలని కోరారు. అనంతరం జిల్లా సమస్యలపై వైసీపీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులపై కక్ష సాధింపులు పెరి గాయని, చిన్న సంఘటనలను కూడా వైసీపీ నేతలపై మోపుతూ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని నేతలు వివరించారు. దీనిపై స్పందించిన జగన్, పరిస్థితులను గమనిస్తు న్నామని, త్వరలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ, ప్రస్తుత ప్రజాప్ర తినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### పులివెందుల అభివృద్ధి,

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

**నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి**

**పులివెందుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో బీటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధి కారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యల ను త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదు రైనా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీటెక్ రవి భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిరక్ష్యం సహించబోమని, ప్రతి సమస్యకు సముచిత పరి ష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో స్థానిక పార్టీ నాయ కులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన





**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14-15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్రనగర్ వైద్యాధికారి డా. వై. శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. సుబ్బారెడ్డి సంయుక్తంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యతను వివరించారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఎంతో ప్రభావవంతమని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొట్టి గారిపల్లె, సురేంద్రనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 50 మందికి టీకాలు అందజేశారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేసి టీకా సర్టిఫికెట్లు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, అసిస్టెంట్ హెడ్‌మాస్టర్ ఏ. రామయ్య, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం వద్ద ఘర్షణ..

## ఇద్దరికి గాయాలు

**దువ్వూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దాసరి పల్లె గ్రామంలో మంగళవారం పొలం గట్టు వద్ద ఇరు వర్గాలు ఘర్షణ పడగా ఇరువురికి గాయాలు అయినట్లు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు. గ్రామంలోని పొలానికి సంబంధించిన ఇరువురు గట్టు విషయంపై ఘర్షణ పడినట్లు తెలిసింది. దీంతో ఇరు వర్గాలకు చెందిన శ్రీనివాసులు, ఆంజినేయులు, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు ఎస్ఐ తెలిపారు.

అగస్తీశ్వరాలయంలో మాయమైన ఆభరణాల విషయమై

# పోలీసులకు జనసేన, బీజేపీ ఫిర్యాదు



**ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 21, ప్రభాత వార్త**

పట్టణంలోని ఆగస్తేశ్వరాలయంలో మాయమైన బంగారు, వెండి ఆభరణాల విషయమై మంగళవారం టూ టౌన్ సిఐ వంశీనాథ్ కు జనసేన, బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాలయంలో పలు బంగారు, వెండి ఆభరణాలు కనిపించడం లేదని గత ఏడాది డిసెంబర్ జువెలరీ వెరిఫికేషన్ అధికారి పాండురంగారెడ్డి తనిఖీ నిర్వహించగా బంగారు వెండి నగలు మాయమైనవని నిర్ధారించారని, కాగా అవి పూర్తి స్థాయిలో నేటికీ కూడా గతంలో పని చేసినటువంటి ఈవోలు శంకర్ బాలాజీ, రామచంద్రచార్యులు దేవాలయ కమిటీకి ఎటువంటి సమాధానాలు చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని వివరించారు. మాయమైన ఆభరణాలను విచారణ జరిపి ఆలయానికి స్వాధీనం చేయాలని టూ టౌన్ సీఐ వంశీనాథ్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ, బాబ్జి, అల్లం చంద్రశేఖర్, దేవానంద్, రమణయ్య, హరి, బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర, చలపతి హరి కృష్ణ శివశక్తి జిల్లా అధ్యక్షులు పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆర్టీవో తనిఖీ

**సిద్ధవటం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలు, పరిష్కారం చేయాలని కడప ఆర్టీవో మురళి తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ రెవెన్యూ డికెటి పొలాలను అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, తాసిల్దార్‌కు సూచించారు. శాఖరాజుపల్లి రెవెన్యూ ఉప్పరపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 936/తి నందు కొంతమంది రాత్రి వేళలో పనులు చేపడుతున్నట్టు నా దృష్టికి వచ్చిందని నిర్మాణ పనులు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసి పనులు నిలుపుదల చేయాలని కడప ఆర్టీవో తాసిల్దార్‌కు సూచించారు. ప్రభుత్వ రెవెన్యూ పొలాలు అక్రమనకు గురైన ప్రదేశాలు గుర్తించి స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత, ఆర్ఐ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనపై విద్యార్థులకు అవగాహన.. నమోదు

**వైవీయూ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

జనగణన-2027 సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన నమోదు కార్యక్రమం యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-9 ఆధ్వర్యంలో నిర్వహించారు. జనగణన-2027లో భాగంగా మొబైల్ ద్వారా సెల్ఫ్ ఎన్యూమరేషన్ నమోదు విధానంపై అవగాహన కల్పిస్తూ, నమోదు కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో నిర్వహించగా, సుమారు 170 మంది విద్యార్థులు తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకున్నారు. అవసరమైన అన్ని వివరాలను సరిగా నింపి, చివరగా ప్రివ్యూ " ద్వారా పరిశీలించి చివరి సమర్పణ చేయాలి. నమోదు పూర్తయిన తర్వాత హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల యూనిక్ సెన్సస్ ఐడీ (ఎస్ఐఈడి) జనరేట్ అవుతుంది. గణాంక సిబ్బంది (ఎన్యూమరేటర్) మీ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఎస్ఐఈడి ను చూపించాలి. వివరాలు సరిపోతే గణన పూర్తయినట్లు భావిస్తారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది తప్పులు తగ్గుతాయి. అదనంగా, ఇది పారదర్శకతను పెంచి, గణాంకాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ, పెండ్లిమర్రి మండలంలోని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, వారిని స్వయంగా నమోదు చేసుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.



# మానవత్వానికి ప్రతిరూపం

# మేఐహెల్ప్యూ ఫౌండేషన్

**ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అహమ్మద్ హుస్సేన్, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, శ్రీనాథ్ ,పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మేఐహెల్ప్యూ ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే తమ సంస్థకు తెలపాలన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫీజుల పేరుతో దోపిడీ

**ఎడ్యుకేషన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థులను బహిరంగంగా దోచుకుంటున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమోదు ఫీజు ..600, ప్రతి సబ్జెక్టుకు ..160 మాత్రమే ఉండగా, వాటిని పక్కనపెట్టి అధిక మొత్తాలు వసూలు చేయడం పూర్తిగా అక్రమమని స్పష్టం చేశారు. ఈ అక్రమాలను అరికట్టడంలో కడప, అన్నమయ్య జిల్లాల ఆర్ఐవోలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటి వరకు ఫీజుల విషయంలో ఆర్ఐవోలు ఎటువంటి పత్రికా ప్రకటన కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు తలగ్గి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదనంగా, వసూలు చేసిన ఫీజులకు సంబంధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎటువంటి రసీదులు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అక్రమమని, ప్రత్యేక తనిఖీలు చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి చెల్లింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు అన్నమయ్య కడప జిల్లా నాయకులు చందు, గణేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలోనే మహిళా సాధికారత సాధ్యం

**పులివెందుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :**

మహిళల ఆర్థికాభివృద్ధి, సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని, ముఖ్యంగా చంద్రబాబు నాయకత్వంలో ఆడబిడ్డల భవిష్యత్తు మరింత బలపడుతోందని శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. పులివెందుల ఆర్‌డిఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు ఆమె స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలే రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన చోదకశక్తులని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మహిళా సంఘాలు నిర్లక్ష్యం పాలయ్యాయని విమర్శించిన ఉమా దేవి, ప్రస్తుతం చంద్రన్న నేతృత్వంలో వాటికి మళ్లీ పూర్వ వైభవం వస్తోందన్నారు. "స్మార్ట్ పాలన - స్మార్ట్ మహిళ" నినాదంతో ప్రతి మహిళా కార్యకర్తకు సాంకేతికతను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ చేరవేయడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. రాబోయే రోజుల్లో మహిళా లోకం మరింత ఉజ్వల భవిష్యత్తు ను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్‌డిఓ చిన్నయ్య, ప్రాజెక్ట్ మేనేజర్ ధనంజయ, ఏడు మండలాల ఏపిఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.



స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న భూమిరెడ్డి ఉమాదేవి

# 24 నుంచి ఉచిత

# భగవద్గీతా శిక్షణా తరగతులు

**ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాత వార్త :**

స్థానిక లైటుపాళెం సెంటర్లోని శ్రీకైవల్య ఎంవీఎస్ ధ్యాన కేంద్రంలో 24 నుంచి మే 25 వరకు ఉచిత భగవద్గీతా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సత్సంగ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 నుంచి 9.30 వరకు ఈ శిక్షణా తరగతులు ఉంటాయని కైవల్య తీర్థస్వామి విద్యార్థులకు శిక్షణఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం 4 నుంచి 7వ తరగతి వరకు జూనియర్ విభాగంలో, 8 నుంచి 10వ తరగతి వరకు సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మతులను అందిస్తామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు



**నందలూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని మంగళవారం మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు ప్రారంభించారు. జనసేన నాయకుడు, కొట్టే భవ్య హర్షిణి స్టోర్ యాజమాని కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యెద్దల సుబ్బరాయుడు మాట్లాడుతూ, ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు అవసరమన్నారు. బస్టాండ్ నడిబొడ్డున ప్రజలకు అందుబాటులో ఉండేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం హాజరైన వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ నాయకులు మోడపోతుల రాము, మూరి బద్దిరెడ్డి, కూటమి నాయకులు గంధం గంగధర్, పాటూరు రమేష్, నారపుశెట్టి శివ, ఆకుల చలపతి, ఉప్పుశెట్టి రెడ్డెయ్య, పసుపులేటి సుబ్రమణ్యం, బండారు రెడ్డి శేఖర్, పల్లె నాగయ్య, గౌస్ బేగ్, షేక్ మహబూబ్, ఇబ్బు, పాలగిరి అరుణ్, అమీర్ పాల్గొన్నారు.

# ఫ్యాప్టో దీక్షలను జయప్రదం చేయండి

**మైదుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**



ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఎఫ్ఏపిటిఓ) ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 25,26 మరియు 27 తేదీలలో విజయవాడలో జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని ఎస్‌టియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కూశెట్టి పాల కొండయ్య తెలిపారు. మైదుకూరు పట్టణ కడప రోడ్డు ఎం.ఆర్.సి లో జరిగిన ఎస్‌టియు ముఖ్య నేతల సమావేశంలో పాలకొండయ్య మాట్లాడుతూ ఫ్యాప్టో రాష్ట్ర శాఖ కడప జిల్లా మరియు ఇతర జిల్లాలతో కలిపి ఏప్రిల్ 27వ తేదీన అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు ఇవ్వాల్సిన ఆర్థిక ప్రయోజనాలను ఇవ్వకుండా మొండి వైఖరి అవలంబించడం దారుణమని తెలియజేసారు. పిఆర్‌సి కాలం గడువు ముగిసి మూడేళ్లవుతున్నా ఇంతవరకు కమిటీ నియామకం చేయకపోవడం ఉద్యోగులను మోసగించడమేనన్నారు. పిఆర్‌సి కమిటీని నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ సి పరీక్షలు మరియు మూల్యాంకనం విధుల్లో హైస్కూల్ ఉపాధ్యాయులు ఉండడం వల్ల బ్రిడ్జి కోర్సు చాలా పాఠశాలల్లో జరగనే లేదని, అంతేకాకుండా సిలబస్ పుస్తకాలు సకాలంలో అందించలేదని, అటువంటప్పుడు బ్రిడ్జి కోర్సుకు పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, రీజనల్ కన్వీనర్ రమణయ్య మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు మల్లేశ్వర రెడ్డి, హజరత్ రెడ్డి, కొండయ్య, నారాయణ ప్రసాద్, నాగరాజ కుమార్, రామతీర్థం, విజయ నరసింహ రాజు, సురేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నిరసనలు..



**యర్రగుంట్ల ఏప్రిల్ 21, ప్రభాతవార్త:**

యర్రగుంట్ల మండల పరిధిలో గల చిలంకూరు ఐసిఎల్ సిమెంట్ పరిశ్రమ వద్ద వారం రోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు మంగళవారం కూడా కార్మికులకు మద్దతుగా కూటమి మండల ఇంచార్జ్ మలిరెడ్డి మధుసూదన్ రెడ్డి నిరసనలు పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయబద్ధమైన కార్మికుల డిమాండ్లను పరిష్కరించడంలో పరిశ్రమ యజమాన్యం మొండి వైఖరి విడాలన్నారు. గత కొన్ని రోజులుగా నిరసన కొనసాగుతున్నప్పటికీ యజమాన్యం స్పందించకపోవడం దారుణమని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు తమ నిరసనలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# 24 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

**సిద్ధవటం ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

కడప చెన్నై జాతీయ రహదారి మాధవరం1 గ్రామపంచాయతీ బంగారుపేటలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 34 వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 24, 25,26 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫ్యామిలీ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్దసుబ్బరాయుడు రామకృష్ణ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి గణపతి పూజ, స్వస్తివాచనము మాతృకాపూజ ఆచార్యాదిబు త్విక్వరణము రక్షాబంధనము పంచగవ్య ప్రాశనము నవగ్రహ వాస్తు సర్వతోభద్ర మండల ఆరాధనలు అష్టోత్తర శత కలశాభిషేకం అర్చన మంగళహారతి మంత్ర పుష్పంమధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన పూజ లక్ష కుంకుమార్చన పుణ్య స్త్రీ వ్రతం అనంతరం పూజలో పాల్గొన్న పుణ్యస్త్రీలందరికి అమ్మవారి ప్రసాదంగా మంగళప్రదమైన గాజులు,పసుపు కుంకుమలు అందజేయబడును. ఏప్రిల్ 25 శనివారం ఉదయం 600 గంటల నుండి గణపతి హోమం రుద్రస్వాహాకారహోమం లక్ష్మీసహస్రనామ హోమము వాస్తు, సర్వతోభద్రమండల హోమములు శ్రీసూక్త సరస్వతీ అష్టోత్తర శతనామహోమం దుర్గా మహోమం దుర్గా సరస్వతీ సూక్త హోమములు నవగ్రహ చండీహోమము దేవి సూక్త హోమము శాంతి హోమము దిగ్బలి కూష్మాండ బలి ప్రధానము. ఉదయం 8 గంటల నుండి 9 గంటల లోపు మహాపూర్ణాహుతి కుంభాజల ప్రోక్షణం మంగళ హారతి మంత్రపుష్పం మహదాశీర్వచనము. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన మహోత్సవమురాత్రి 500 గంటల నుండి అమ్మవారి గ్రామోత్సవము ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 8 గంటలకు నుండి బోనాల తిరుణాల భక్తుల మొక్కుబడుల చెల్లింపులు జరుగునని కార్యనిర్వాహకులు తెలిపారు.

# పురపాలక సమస్యలపై తూగుట్ల మధు ఫోకస్

**పులివెందుల, ఏప్రిల్ 21 , ప్రభాతవార్త :**

పులివెందుల పురపాలక పరిధిలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర తెదేపా కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఇటీవల రాజీవ్ గాంధీ కాలనీ, పార్నపల్లి రింగ్ రోడ్డు ప్రాంతాల ప్రజలు తమ కాలనీలో మౌలిక వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. ప్రధానంగా వీధి లైట్లు లేకపోవడం, చెత్తాచెదారాలు పేరుకుపోవడం వంటి సమస్యలతో తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం మున్సిపల్ అధికారులతో మాట్లాడిన తూగుట్ల మధుసూదన్ రెడ్డి, అవసరమైన మౌలిక వసతులను వెంటనే కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఆయన స్వయంగా అక్కడికి చేరుకుని పనులు జరిగేలా పర్యవేక్షిం చడం విశేషం. ఇప్పటివరకు తమ కాలనీలో లైట్ రిపేర్ వాహనం కూడా రాలేదని, సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కారం చూపినందుకు తూగుట్ల మధుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. వీధిలైట్లు మరమ్మత్తులు చేయించడం, పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగిందన్నారు. ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "పురపాలకం లో సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యలులేని పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు, శ్యామ్ నిఖిల్, వసంత్ బాబు, శిఖమణి చిన్నా, దేవాకుమార్, దానియల్, అక్రమ్, అంకలిరెడ్డి, సుబ్బారెడ్డి, సంగీతమ్మ, రమీజా తదితరులు పాల్గొన్నారు.



తూగుట్ల మధుకు సమస్యలు వివరిస్తున్న కాలనీ వాసులు



దగ్గర ఉండి మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న తూగుట్ల మధుసూదన్ రెడ్డి

# మండలంకు 7 ట్రై సైకిల్స్

**గోపవరం. ఏప్రిల్ 21. ప్రభాతవార్త.**

మండలంకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి వచ్చిన 7 ట్రై సైకిల్స్ ను మండల పరిషత్ అధ్యక్షురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయితీ అభివృద్ధి అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుండి తడి మరియు పొడి చెత్త సేకరణకు ఈ ట్రై సైకిల్స్ ను సక్రమంగా ఉపయోగించుకుని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ డిప్యూటీ ఎంపీడీవో హసీనా. తెలుగుదేశం పార్టీ నాయకులు కొండయ్య మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశం

**గోపవరం. ఏప్రిల్ 21. ప్రభాతవార్త.**

ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ధనలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా వేసవికాలంలో తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగింది. "జలధార జల హారతిఖి కార్యక్రమం గురించి మండల స్థాయి అధికారులకు మరియు ఎంపీటీసీ లకు అవగాహన కల్పించడం జరిగింది. వివిధ శాఖల అధికారులు వారి శాఖ తరపున ప్రగతి నివేదికలు మరియు ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో గోపవరం జడ్పిటిసి. సభ్యులు జయ రామి రెడ్డి , ఎంపీడీవో వి.శ్రీధర్, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఫ్యాప్టో రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేద్దాం

**కలసపాడు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**

పన్నెండవ పీఆర్సీ ఏర్పాటు చేసి, వెంటనే 30శాతం ఐఆర్ ను ప్రకటించాలనే తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) చేపట్టిన రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేద్దామని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి, జిల్లా నాయకులు యు.సుబ్రహ్మణ్యం, కె.చెన్నయ్య, బి.సురేంద్రనాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్ల లోని ఎంఈఓ ఆఫీసు ఆవరణలో వి.వి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఫ్యాప్టో పోరుమామిళ్ల ప్రాంత సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచి, ఇచ్చిన హామీల అమలుతో పాటు, 12వ పీఆర్సీ , మధ్యంతర భృతి అమలు, తదితర డిమాండ్స్ తో పలు రకాల ఉద్యమాలు చేపట్టినప్పటికీ, అరకొరా పెండింగ్ బిల్లుల చెల్లింపులు తప్ప, మిగిలిన వాటిని పట్టించుకోకుండా ఇంకెన్నాళ్లు సాగదీస్తారన్నారు. వెంటనే పన్నెండవ పిఆర్సీని ఏర్పాటు చేసి, 30 శాతం మధ్యంతరభృతి (ఐఆర్) ప్రకటించడంతో పాటు, పెండింగులో ఉన్న నాలుగు డిఏలు, మిగిలిన పెండింగ్ బకాయిల చెల్లింపుల విషయంపై స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీపీఎస్ ను రద్దుచేసి, ఓపిఎస్ అమలు చేయాలని, కోర్టు కేసుల కారణంగా అమలుకు నోచుకోని ఏకీకృత సర్వీస్ రూల్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరింప చేయాలన్నారు. 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అమలుచేసి, వెంటనే పాతపెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలన్నారు. 2025 లో జరిగిన బయలేల ప్రక్రియలో బదిలీ పొంది రిలీవర్లు లేక పాత స్థానాలలో కొనసాగుతున్న వారందరినీ వెంటనే రిలీవ్ చేసి నూతన స్థానాలలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కారణాల వలన చనిపోయిన కుటుంబసభ్యులకు కారుణ్య నియామకముల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పదవీ విరమణ చెందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలను నెలలోగా మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంఈఓ, హెచ్ఎం ల బదిలీలు చేపట్టి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. సమగ్రశిక్ష యందు పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలో కొనసాగినప్పుడు మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయులుగా పనిచేయుచున్నవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆయా పాఠశాలల యందు విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాలైన ఎస్టీయు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ తదితర సంఘాలకు చెందిన నాయకులు వాకా చంద్రశేఖర్, ఈశ్వర రావు, బీరం రామకృష్ణారెడ్డి, చంద్రహాస రెడ్డి, కే.ప్రసాద్, అబ్దుల్ సత్తార్, వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయబ్, తదితర మండలశాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## 12వ పిఆర్ సి సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం



వేంపల్లె:ఏప్రిల్ 21(ప్రభాత వార్త )

కూటమి ప్రభుత్వంపై 12వ పిఆర్ సి సాధనపై ఉమ్మడి ఉద్యమాల ద్వారా ఒత్తిడి తెస్తామని ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి చెప్పారు. మంగళవారం వేంపల్లె ఎస్టీయు కార్యాలయంలో 12వ పిఆర్ సి సాధనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. 9 ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉద్యమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇప్పటికే పదవ తరగతి మూల్యాంకన కేంద్రాల వద్ద రెండు రోజులు నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈనెల 25 నుంచి 27 వరకు విజయవాడ ధర్నా చౌక్ నందు రిలే నిరాహార దీక్షలు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. 27న కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. పాలకులు ఎవరైనా, ప్రభుత్వాలు ఏవైనా ప్రభుత్వ యంత్రాంగాన్ని వేతన సవరణ సమయంలో మోసం చేస్తున్నట్లు చెప్పారు. పెరిగిన ధరలు అనుగుణంగా వేతన సవరణ, డిఏ చెల్లింపుల విషయంలో తీవ్ర అలసత్వాన్ని వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక నష్టాన్ని గత 7 సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏడు సంవత్సరాలుగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు జీతం తప్ప మరి ఏ ఇతర ఆర్థికపరమైన సహకారం అందలేదని చెప్పారు. 12వ పిఆర్ సి తీవ్ర ఆలస్యం కావడంతో ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయుడికి తీరని ఆర్థిక నష్టాన్ని మిగిలిందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు డిసి గోవిందు, కార్యదర్శి భాస్కర్ రెడ్డి తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్మా ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయురెడ్డి

వేంపల్లి:ఏప్రిల్ 21(ప్రభాత వార్త )



కృష్మా కడప జిల్లా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల ల సంఘం ప్రధాన కార్యదర్శి గా వేంపల్లి స్వామి వివేకానంద స్కూల్ కరెస్పాండంట్ రామాంజనేయురెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఆదివారం కడప లో ఎస్వి ఫంక్షన్ హాల్ లో జరిగిన సంఘ సర్వ సభ్య సమావేశం లో నూతనం గా కమిటీ ను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లెక్కల జోగిరామిరెడ్డి మాట్లాడు తూ ప్రైవేట్ పాఠశాల లు ఎదురుకుంటున్న సవాళ్లను ఆదిగమించడానికి యెజమాణ్యం ఐక్యమత్యం తో ముందుకు రావాలి అయన పిలుపు నిచ్చారు.. ఈ నూతన కమిటి లోకార్యదర్శి గా వేంపల్లి శ్లోక స్కూల్ కరెస్పాండంట్ నవనేశ్వర్ రెడ్డి, వాయిస్ ప్రెసిడెంట్ గా నారాయణ స్కూల్ కరెస్పాండంట్ నారాయణ రెడ్డి, కార్యదర్శి గా సతీష్ రెడ్డి స్కూల్ కరెస్పాండంట్ రోహన్ నాగి రెడ్డి,రాష్ట్ర సభ్యులు గా శ్రీనివాస స్కూల్ కరెస్పాండంట్ కేశవులు ఎన్నుకున్నారు... వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసారు...

## ట్రబులింజన్ సర్కార్‌గా తయారైన డబులింజన్ సర్కార్.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లి:ఏప్రిల్ 21 ప్రభాతవార్త

కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండడం వల్ల డబులింజన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్ కు మేలు జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పింది నిజమే అయితే డబులింజన్ సర్కార్లో ఆంధ్రప్రదేశ్ కు సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఎందుకు అమలు కాలేదు అని సూటిగా ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ డబులింజన్ సర్కార్లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము దుగ రాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు డబుల్ ఇంజన్ సర్కార్లో ఎందుకు నిర్మించలేదు? విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారము ఆంధ్రప్రదేశ్లో రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి. డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు ఇవ్వలేదని తులసి రెడ్డి ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసి జాతికి అంకితం చేయాలి . 12 సంవత్సరాలైనా ఎందుకు నత్తనడక సాగుతోందని తులసిరెడ్డి ప్రశ్నించారు. కాగ్ నివేదిక ప్రకారం 2023 24 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వ పాలనలో కేంద్రం నుండి రాష్ట్రానికి 34,698 కోట్ల రూపాయల గ్రాంట్ రాగా 2024 25 లో డబుల్ ఇంజన్ సర్కార్ లో కేవలం 20135 కోట్ల రూపాయలు మా త్రమే కేంద్రం నుండి గ్రాంట్ వచ్చింది.అనగా 1 4,5 6 3 కోట్ల రూపాయలు నిధులు తగ్గిపోయాయి. పైన పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే డబుల్ ఇంజన్ సర్కార్ లో మేలు జరగకపోగా కీడు జరిగినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది . డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా, డొక్కు ఇంజన్ సర్కార్గా తయారైనట్లు స్పష్టంగా అర్థం అవుతుందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

## క్రమశిక్షణాయుత జీవితం అన్ని ఫలితాలకు ఆలవాలం

వేంపల్లె:ఏప్రిల్ 21(ప్రభాత వార్త )



మనిషి జీవనం అభివృద్ధి పథంలో సజావుగా సాగడానికి విద్యార్థి దశ నుండి క్రమశిక్షణాయుత విధానం కొనసాగాలని మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మనం నడుచుకునే తీరే క్రమశిక్షణ అన్నారు. ఐఐటి, జేఈఈ, నీట్ ఫౌండేషన్ కోర్సెస్ లో పతి తరగతిలోనూ మొదటి, రెండవ, మూడవ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ తో పాటు మెడల్ లను ప్రధానం చేశారు. అలాగే ఎస్ఓఎఫ్ పోటీ పరీక్షలలో హిందీ, మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులలో జోనల్ లెవెల్ లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ ఏడాది నూతనంగా ప్రవేశపెట్టిన సియుబి కోడర్స్ అనే కంప్యూటర్ కోర్సెస్ ను పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పాఠశాలలో మూడవ తరగతి నుండి ఏ ఐ కోడింగ్ సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ అందించడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో రాబోయే సాంకేతిక విజ్ఞానాన్ని ఇప్పటినుండే అందిస్తున్నామని.. దీంతో పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి విశేష పూజలు

బత్తుల అర్బన్, ఏప్రిల్ 21 , ప్రభాతవార్త



వైశాఖ మాసం తొలి మంగళవారం అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు వైశాఖ మాసం సందర్భంగా తొలి మంగళవారం శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన తదితర విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక అభిషేక దాతలుగా చాగ నాగేంద్రనాథరెడ్డి, ఆయన సతీమణి ఉమా మహేశ్వరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం

# గండి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

వేంపల్లె:ఏప్రిల్ 21(ప్రభాత వార్త )



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుతూ కడప జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో గండి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పండ్రా రంజిత్ కుమార్, పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ ల నేతృత్వంలో గండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం, ఆకు పూజలు నిర్వహించారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొనాలని గండి వీరాంజనేయ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, నాగ మల్లికార్జున, సతీష్, హరి, రవి, బద్రి, అశోక్, పండ్రా వంశీకృష్ణ, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీపై ఖర్గే వ్యాఖ్యలు సిగ్గుచేటు

వేంపల్లి:ఏప్రిల్ 21(ప్రభాత వార్త )



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. దేశ రాజకీయాల్లో విలువలు, సంస్కారం మరిచి కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా వేంపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో భావభేదాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత దూషణలు తగవని అన్నారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలో స్థిరత్వం లోపించిందని, అభివృద్ధి, విధానాలపై చర్చ జరగాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలకు దిగడం దిశాహీనతను సూచిస్తోందని విమర్శించారు. ఇలాంటి వైఖరితో ముందుకు సాగితే ప్రజల మద్దతు కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీకి లభిస్తున్న మద్దతు దానికి నిదర్శనమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకుని గౌరవప్రదమైన రాజకీయ సంస్కృతి వైపు అడుగులు వేయాలని గాలి హరిప్రసాద్ సూచించారు.

## మంచినీటి సమస్యపై దృష్టి పెట్టండి

దువ్వూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో మంచినీటి సమస్య రాకుండా పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ ల పరిపాలన ముగిసిన తర్వాత ప్రస్తుతం అధికారుల పాలన ఉందని అందువల్ల పంచాయతీల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించాలన్నారు. ముందుగా మంచినీటి సమస్యపై దృష్టి పెట్టాలని, అనంతరం అభివృద్ధి పనులు తదితర వాటిపై కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడిఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జనాభా 2027 సర్వేకు సన్నాహాలు ప్రారంభం






పులివెందుల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :

జనాభా 2027 సర్వేలో భాగంగా ఇంటి జాబితా తయారీ మరియు జనగణన కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పులివెందుల మండలంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆరోఖిలాపురం పాఠశాలలో ఏర్పాటు చేయగా, అధికా రులు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధికారి తహసిల్దార్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఇంటి జాబితా తయారీ మరియు గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించడం అత్యంత కీలకమని తెలిపారు. హెచ్ ఎల్ డి యాప్ ద్వారా 34 సెక్షన్లలో డేటా సేకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సారి ఆధునిక సాంకేతిక తను వినియోగిస్తూ మొదటి సారిగా పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో సర్వే జరుగుతుం దని చెప్పారు. ఎన్యూమ రేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన హెచ్ఎల్బి (ఇంటి జాబితా బ్లాకులు)లో సమయానికి విధులు నిర్వర్తించాలని సూచించారు. డేటా సేకరణలో ఖచ్చితత్వం పాటించడం ద్వారా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందించవచ్చని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఏఎస్వో శశిఖర్ రెడ్డి, పిపాలి, ఫీల్డ్ ట్రైనర్లు ధరణి నాథి రెడ్డి, చెల్ల రాజులు తదితరులు పాల్గొని సర్వే విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు.

## కౌమార గర్భధారణ, బాల్యవివాహాల నివారణపై

# అవగాహన

బద్వేల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్డీవో సమావేశ మందిరంలో డివిజనల్ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. వివిధ శాఖల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ చంద్రమోళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌమార దశలో గర్భధారణ నివారణ కోసం గ్రామ స్థాయి నుంచి డివిజనల్ స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భధారణ వల్ల కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించి, యువతను చైతన్యవంతం చేయాలని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శోభారాణి మాట్లాడుతూ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు, పథకాల గురించి వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, టీనేజ్ గర్భధారణ తగ్గించేందుకు చేపడుతున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, మెడికల్ ఆఫీసర్లు, మండల విద్యాధికారులు, సీడీపీవోలు, సూపర్వైజర్లు, మహిళా పోలీసులు, డీసీపీయూ, ఓఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.




## నేటి నుంచి లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు

మదనపల్లె, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

మదనపల్లె మండలం సిటిఎంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు అలయాన్ని రంగు రంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. రోజువాహన సేవలు నిర్వహించనున్నారు. 22వ తేది అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 23న ద్వజారోహన, గరుడసేవ, 24న హనుమంతువాహనం, 25న సింహవాహనం, 26న వేషవాహనం 27న మోహిని ఉత్సవం, గజేంద్రమోక్షం 28న కళ్యాణోత్సవం గరుడసేవ, 29న బ్రహ్మరథోత్సవం ఉదయం 9గంటలనుంచి జరుగుతుందని తెలిపారు. మే 5న పుష్పయోగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## 220 మంది సంఘమిత్రలకు 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ

కలికిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

మండలంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళవారం 220 మంది సంఘమిత్రులకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి 5జీ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు. పీడీ నాగేశ్వరరావుతో కలిసి సంఘమిత్రలకు ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి త్వరగా తీసుకెళ్లేందుకు డిజిటల్ సేవలను మెరుగుపరిచేందుకు ఈ 5జీ స్మార్ట్‌ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. వమీ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ ఫోన్లు అందిస్తోంది. వీటిని ప్రజా సేవకు వినియోగించి పథకాల అమలును వేగవంతం చేయాలని సూచించారు. పీడీ నాగేశ్వరరావు మాట్లాడుతూ 5జీ సాంకేతికతతో పని మరింత సులభమవుతుందని, సంఘమిత్రులు అంకిత భావంతో పని చేయాలని కోరారు. ఫోన్లు అందుకున్న సంఘమిత్రలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు నాణ్యతగా ఉండాలి





బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మొత్తం రూ.1 కోటి 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో బద్వేల్ మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో 210 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు నాణ్యతతో పూర్తవ్వాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించడంతో ప్రజలకు ఆశించిన ఫలితాలు రాలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులన్నీ త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ షేక్ జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి సుబ్బరాయుడు యాదవ్, డాక్టర్ కొంకుల రాంబాబు, మోలాలి, సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశం

కలికిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

కలికిరి పట్టణంలోని హేమాచారి కల్యాణమండపంలో మంగళవారం పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయసమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అనాదిగా సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమన్నారు. మీ కళానైపుణ్యం, చేతివృత్తులను కాపాడుకోవాలని వమీ సంఘం అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానన్నారు. సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సంఘం నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా, మండల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మారెమ్మ ఆలయంలో చండీహోమం

మదనపల్లె, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

స్థానిక ఎస్‌బి కాలనీలో మంగళవారం శ్రీ మహమ్మారెమ్మ తల్లి విగ్రహా పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆలయ అవరణంలో హహా చండీ హోమంను వేద పండితులు వేదోచ్చరణలతో నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాపున:ప్రతిష్ట సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. 23వ తేదిన ఉదయం దేవాతమూర్తి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్నప్రసాద వితరణచేశారు. పెద్ద ఎత్తున భక్తులు హోమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షులు బి.రామక్రిష్ణారెడ్డి ఉపాధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి మస్తాన్‌రెడ్డి, శివన్న, కోశాధికారి భవానీ, శ్రీను, మాదవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం..

కలికిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

కలికిరి పట్టణంలోని హేమాచారి కల్యాణమండపంలో మంగళవారం పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయసమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అనాదిగా సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమన్నారు. మీ కళానైపుణ్యం, చేతివృత్తులను కాపాడుకోవాలని మీ సంఘం అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానన్నారు. సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. సంఘం నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, కలికిరి మాజీ మండలాధ్యక్షులు నల్లారి ఆనందరెడ్డి, కలికిరి సహకార బ్యాంక్ అధ్యక్షులు నల్లారి చంద్రకుమార్‌రెడ్డి, కలికిరి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెడ్డివారి యోగేష్‌రెడ్డి, రాష్ట్ర జంగం సంక్షేమం మరియు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్, కలికిరి టమోటా మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలతి, కలికిరి టీడీపీ అధ్యక్షులు షాబుద్దీన్, కలికిరి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హేమాంబరాచారి, నాయకులు సిద్దప్ప ఆచారి, రమేష్ ఆచారి, రత్నమాచారి, కలికిరి మార్కెట్ యార్డు డైరెక్టర్‌లు శ్రీనివాసవర్మ, రాంబాబు, పంచముఖ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా, మండల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ వాహనాలపై

# పోలీసుల దాడులు

కలికిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో వాహనాలకు రికార్డులు సక్రమంగా లేకుండా అక్రమంగా తిరుగుతున్న వాహనాలపై మంగళవారం కలికిరి సీఐ అనిల్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై పీవీ రమణ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో ఎస్సై నాకాబంధీ నిర్వహించారు. రికార్డులు, లైసెన్సులు లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా లైసెన్సులు, హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు విజయకుమార్, వెంకటరమణ, రమణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల

# ఆధ్వర్యంలో ర్యాలీ

కలికిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎంకే జ్యోత్స్న, డా.సి.నాగమణిల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేదంపై గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పించారు. అదే విధంగా ఎల్లంపల్లిలోని పీహెచ్‌సీ వద్ద ముల్లపొదలు తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలకు ప్లాస్టిక్ నిషేదంపై పారిశుద్ధ్య చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.మాధురి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాలికల క్రికెట్‌లో కడప బి జట్టు జయభేరి



నందలూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:
కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నందలూరు సబ్‌సెంటర్‌లో బాలికల అండర్15, అండర్19 విభాగాల 30 ఓవర్ల మ్యాచ్ విజయవంతంగా నిర్వహించారు. మహిళా జట్టు కోఆర్డినేటర్ విష్ణు మోహన్ పర్యవేక్షణలో కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడి, ట్రైనర్ అలుసూరి శివకోటి, పిచ్ క్యూరేటర్ హరికృష్ణ, స్థానిక క్రీడాకారుల సహకారంతో పోటీలు సజావుగా సాగాయి. మొదట బ్యాటింగ్ చేసిన కడప ఏ జట్టు నిర్ణీత 30 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన కడప బి జట్టు 29.4 ఓవర్లలోనే 181 పరుగులు సాధించి విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ నితీష 73 బంతు ల్లో 88 పరుగులతో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయానికి మార్గం సుగమం చేస్తూ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. ఈ సందర్భంగా ఆటగాళ్లకు భోజనం, కూల్‌డ్రింక్స్, తాగునీటి వసతులను నందలూరు లయన్స్ క్లబ్ సభ్యులు, ఎస్పై మన్యం రామ్మోహన్, ఉప్పు శెట్టి సుధీర్, భూసెట్టి వెంకటసుబ్బయ్య, మాజీ క్రీడాకారుడు హేమంత్ అందించారు. అంపైర్లుగా రంజిత్, మధు వ్యవహరించగా, స్కోరర్‌గా హరిప్రియ సేవలందించారు.

## గణేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే, ఆర్ఐఓ



ప్రొద్దుటూరు అర్బన్ , ఏప్రిల్ 21, ప్రభాతవార్త :
ఇంటర్మీడియట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ గణేష్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఆర్ఐఓ వెంకటేశ్వర్లు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో శ్రీవిద్యా కళాశాలకు చెందిన కె. తిరుమల గణేష్ సీనియర్ ఇంటర్లో 994/1000 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. ఈ విద్యార్థి గణేష్ మరియు కళాశాల యాజమాన్యం స్థానిక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని కామనూరులోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గణేష్ ఇంజనీరింగ్ విద్యకు కావలసిన ఆర్థిక సాయం చేస్తామని, అలాగే విద్యార్థి తండ్రికి కాలేయవ్యాధి చికిత్సకు కావల్సిన ఆర్థిక సహాయంను అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్ ఐ ఓ వెంకటేశ్వర్లు స్థానిక సూపర్ బజార్ రోడ్ లోని శ్రీవిద్యా జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ శ్రీవిద్యా విద్యార్థి కడప జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చాడని, ఇలాగే గణేష్ అంకిత భావంతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగం సాధించాలని తెలిపారు. ఇలాంటి విద్యార్థి గణేష్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని మంచి మార్కులను సాధించాలని అలాగే ఈ విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించడానికి కారణమైన శ్రీవిద్యా కళాశాల యాజమాన్యం అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎస్. శ్రీకాంత్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ కె.ఓ.వి. రమణారావు మరియు కళాశాల డైరెక్టర్ ఎమ్. రామమోహన్ పాల్గొన్నారు.



## జనగణనను సక్రమంగా నిర్వహించాలి



దువ్వూరు, మార్చి 21, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తాసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జనగణన పై 2వ విడత శిక్షణా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన సమయంలో ప్రజల నుండి మనం అందించిన ప్రశ్నలకు వారి నుండి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. ఓపికతో కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి వారి వివరాలు అన్నింటిని నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం స్వీయ గణన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం ఏప్రిల్ 30వ తేదీ వరకు ఉంటుందన్నారు. మే 1 నుంచి ప్రతి ఇల్లు తిరిగి జనగణన చేయవలసి ఉంటుందని అందరూ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఎన్యుమినేటర్‌లు పాల్గొన్నారు.

### బద్వేల్ కార్యకర్త సేవా దృక్పథానికి

## నారా లోకేష్ ప్రశంసలు

బద్వేలు ,ఏప్రిల్ 21, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం బద్వేలు నిర్వహించిన సేవా కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశంసించారు. ఇందులో భాగంగా బద్వేల్ మండలం కోన సముద్రం పంచాయతీకి చెందిన కార్యకర్త రాజశేఖర రెడ్డి పేదలకు అన్నదానం నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. ట్విట్టర్ (శ్రీ) వేదికగా స్పందించిన లోకేష్,"పేద ప్రజల ఆకలి తీర్చుతూ జన్మదిన వేడుకలు జరపడం సేవా భావానికి నిజమైన నిదర్శనం" అని పేర్కొన్నారు. బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కె. రితేష్ రెడ్డి మార్గదర్శకత్వంలో కార్యకర్తలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం పట్ల పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయనీ ఆయన వారి సేవలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ప్రజలలో పార్టీ స్థానాన్ని సుస్థిరం చేయాలని ఆకాంక్షించారు.



# రసాయనిక ఎరువులను మితంగా వాడాలి





కడప, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు, సూచనల మేరకు మంగళవారం వ్యవసాయ పరిశోధన స్థానం, ఊటుకూరు నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం కడప ఆధ్వర్యంలో సమతుల ఎరువుల వాడకం యూరియా డీఏపీ ఎరువుల వాడకం తగ్గింపు విషయంపై కిసాన్ గోష్టి చర్చా కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప జిల్లా జేడీఏ జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డా. జి. ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు డా. సునీల్, కీటక శాస్త్రవేత్త, ఎంటమాలజిస్ట్ మరియు కెవికె నుంచి సాయి మహేశ్వరి అగ్రోనమిస్ట్, డా ప్రశాంతి హోమ్ సైన్స్ (సైంటిస్ట్) కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట నుండి డా.ఎస్.ఫిరోజ్ హుస్సేన్ ఉద్యాన శాస్త్ర వేత్త మరియు డిఆర్సి డిడిఏ ఎం. నాగరాజ జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఆత్మ వారి తరపున కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధిక యూరియా వలన ఎక్కువ దుష్ప్రభావాలు ఉన్నాయని మరియు అధిక యూరియా వాడకాన్ని తగ్గించవలసిందిగా కోరారు. మరియు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వాడకాన్ని చేపట్టవలసిందిగా రైతులకు సూచించడం జరిగింది. ఇందులో భాగంగా డా. జి.ప్రభాకర్ రెడ్డి ఏఆర్ఎస్ సైంటిస్ట్ వారి ఏఆర్ఎస్ నందు జీవన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వాడుకోవాలని వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది. ఏరువాక కేంద్ర (డాట్ సెంటర్) సమన్వయ కర్త డా.కృష్ణప్రియ భూసార పరీక్షల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. డా.ఎస్.ఫిరోజ్ హుస్సేన్ కెవికె వనిపెంట సైంటిస్ట్ ఎఫ్ఐఎం వర్మీ కంపోస్ట్ ,బయో ఫెర్టిలైజర్స్ పిఎస్బి , కే ఎస్ బి, గురించి తెలియజేయడం జరిగినది. డా.సునీల్ వేసవి లోతు దుక్కులు గురించి తెలియజేయడం జరిగింది వేప గింజల కషాయం మరియు వేప నూనెల ప్రాముఖ్యత గురించి ఈ సమావేశంలో రైతులకు వివరించడం అయినది.నవజాత శిశువు మొదలు వృద్ధులు వరకు ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహించాలని డా. ప్రశాంతి సూచించారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ,పీఎండీఎస్ నవ ధాన్య సాగు , బిఆర్ సి ల గురించి, యూరియా, డిఏపి కి ప్రత్యామ్నాయ ఎరువులు, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం,సమతుల ఎరువుల వాడకం గురించి జిల్లా వనరుల కేంద్రం ఊటుకూరు కడప బాధ్య ఉప సంచాలకులు నాగరాజ వివరించడం జరిగింది.జీవ నియంత్రణ ప్రయోగశాల ఊటుకూరు నందు అందుబాటులో ఉన్న ట్రై కోడెర్మా విరిడి, సూడో మోనాస్ జీవ సంబంధ మందులను, వాడే విధానం, అవశ్యకత గురించి వివరించడం జరిగింది.కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా ఎట్టి పరిస్థితుల్లోనూ వాడ రాదు అని రైతులకు శాస్త్ర వేత్తలు, అధికారులు సూచించారు..ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబిస్తున్న రైతులు వారి అనుభవాలను పంచుకున్నారు..ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు ముఖంగా కమలాపురం, కడప వ్యవసాయ డివిజన ల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు..కమలాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ ఏ నరసింహ రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఊటుకూరు కడప వ్యవసాయ అధికారులు సుచిత్ర, పద్మజ, స్వాతి, ఆత్మ క్షేత్ర సిబ్బంది ఏటీఎం, బిటియంలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలి





మైదుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:
మైదుకూరు పట్టణ కడప రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాముడు అధ్యక్షతన పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ రాముడు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని తేలుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు తెలుసుకోవడంతోపాటు వాటిని సద్వినియోగం చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి రోజూ పిల్లలని పాఠశాలకు పంపాలని,ఎస్ ఎం సి సభ్యులు,తల్లితండ్రులు పాఠశాల అభివృద్ధి కి సహకరించాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినులు ధనలక్ష్మి, లక్ష్మీ నారాయణమ్మ ఇరువురు ఈ అకడమిక్ సంవత్సరంలో మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ గోశెట్టి రామమోహన్, సీనియర్ ఉపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు,పద్మనాభయ్య, మిట్ట రాజేంద్ర ప్రసాద్,ఎస్ ఎం సి సభ్యులు తిరుపాల్, ఖాసిం,అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ



విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



నివాసం వద్ద ప్రజల నుంచి విజ్ఞతలు స్వీకరిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి

పులివెందుల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :
పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఓరెంటియల్ ఉన్నత పాఠశాల 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ రవి ఎంపీ నీ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విద్యార్థులు ను ఉపాధ్యాయులును నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ విద్యాసంస్థలు సమాజ అభివృద్ధికి పునాది వంటివని, గత ఐదు దశాబ్దాలుగా ఈ పాఠశాల అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కృషి చేయాలని సూచించారు. ఎంపీ అవినాష్ పాఠశాల యాజమాన్యం మెమెంటో అందించి శాలువ కప్పి అభినందించారు. అంతకుముందు తన నివాసం వద్దకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతిని ధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ఏప్రిల్ 27న "నిధి ఆప్కే నికట్ 2.0" కార్యక్రమం

కడప, ఏప్రిల్ 21 ప్రభాతవార్త
జిల్లాలో ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ప్రాంతీయ కార్యాలయం, కడప వారి ఆధ్వర్యంలో ఈపీఎఫ్ఓ చందాదారులు, వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఏప్రిల్ 27వ తేదీన నిధి ఆప్కే నికట్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ భవిష్య నిధి కమిషనర్ ప్రకటనలో తెలిపారు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నెలా నిర్వహిస్తున్న "నిధి ఆప్కే నికట్ 2.0" కార్యక్రమంలో భాగంగా, ఏప్రిల్ నెలకు సంబంధించిన కార్యక్రమాన్ని 27.04.2026 తేదీ సోమవారం జిల్లాలోని బద్వేల్‌లోని సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ వేదికగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈపీఎఫ్ఓ చందాదారులు, వినియోగదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మరియు సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కోలాటం కళా వైభవం..

బద్వేల్ కళాకారుడు రామణ బోయిన వెంకటేశ్వర్లుకు నంది పురస్కారం

నంది అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లకు ఘన సన్మానం



వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



బాబు మోహన్ రావు చేతుల మీదుగా బెస్ట్ నంది అవార్డు తీసుకున్న రామన బోయిన వెంకటేశ్వర్లు కోలాటం మాస్టర్

బద్వేల్, అర్బన్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :
తెలుగువారి ప్రాచీన సంస్కృతికి ప్రతీక అయిన ఖికోలాటంఖి కళలో తనదైన ముద్ర వేస్తూ, దశాబ్దాలుగా ఈ కళను కాపాడుతున్న బద్వేల్ ప్రాంత ప్రముఖ కోలాట కళాకారుడు వల్లేరవారి పల్లె గ్రామానికి చెందిన రామన బోయిన వెంకటేశ్వర్లు (వెంకీ) కి అరుదైన గౌరవం దక్కింది. వారి అద్భుతమైన నైపుణ్యాన్ని గుర్తిస్తూ, బద్వేల్ నియోజకవర్గ స్థాయిలో బెస్ట్ నంది అవార్డు తో ఘనంగా సత్కరించారు,

**బాబు మోహన్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం**

హైదరాబాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి మరియు ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. కోలాటం వంటి సాంప్రదాయ కళను మరుగున పడకుండా కాపాడుతున్నందుకు గాను ఈ గౌరవాన్ని అందించారు. ఈ సందర్భంగా బాబు మోహన్ మాట్లాడుతూ, కోలాటంలో ఉన్న లయ, క్రమశిక్షణ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, బద్వేల్ ప్రాంతం నుండి ఇలాంటి గొప్ప కళాకారులు రావడం గర్వకారణమని ప్రశంసించారు.

**తిరుమల మాడ వీధుల్లో కోలాట సేవ :**

ఇటీవల తిరుమల శ్రీవారి సన్నిధిలో వెంకటేశ్వర్లు కోలాటం మాస్టర్ తమ బృందంతో కలిసి ఆయన ప్రదర్శించిన కోలాటం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ మరియు ఇతర పవిత్ర దినాల్లో మాడ వీధుల్లో లయబద్ధంగా చేసిన కోలాట ప్రదర్శన, భక్తి భావాన్ని చాటిచెప్పడమే కాకుండా బద్వేల్ ప్రాంత కీర్తిని తిరుమల గిరిపై చాటిచెప్పింది.

**కళే శ్వాసగా.. కోలాటమే బాటగా రామనుబోయిన వెంకటేశ్వర్లు (వెంకీ )**

అనేక సంవత్సరాలుగా ఎంతోమంది యువతకు కోలాటంలో శిక్షణ ఇస్తూ, ఈ కళ అంతరించిపోకుండా ఆయన కృషి చేస్తున్నారు. కోలాటంలోని విన్యాసాలను, తాళాలను ఎంతో నిశితంగా అభ్యసించి, వందలాది ప్రదర్శనల ద్వారా ప్రజల మన్ననలు పొందారు. ఆయనకు నంది అవార్డు రావడం పట్ల బద్వేల్ నియోజకవర్గ ప్రజలు, కళాకారులు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పలువురు నాయకులు ప్రముఖులు వారి శిష్యులు అనేక మంది అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లు ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు

**నంది అవార్డు గ్రహీత కు ఘన సన్మానం :** ఇటీవల హైదరాబాదులో మాజీ ఎంపీ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా నంది అవార్డు తీసుకున్న రామణ బోయిన వెంకటేశ్వర్లు ను మంగళవారం సాయంత్రం జాంబవంత నగర్ కు చెందిన శ్రీ కోదండరామ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు సి.వి నాగేశ్వరరావు, కాలువ నాగేంద్రబాబు, హరి, శ్రీనివాసులు, సుబ్బయ్య తో పాటు పలువురు శాలువాతో సత్కరించి వారి సేవలను అభినందించారు, రామనుబోయిన వెంకటేశ్వర్లు అనేక సంవత్సరాలుగా బద్వేల్ ప్రాంతంలో కోలాటం నిర్వహిస్తూ అనేకమందికి కోలాటం నేర్పించి తమ కీర్తిని చాటుకోవడం అభినందనీయమన్నారు, భారతదేశంలో ప్రాచీన సాంస్కృతితోకు కలలు నేడు ఆధునిక కంప్యూటరికరుణ యుగంలో అంతరిస్తున్న నేపథ్యంలో వెంకటేశ్వర్లు లాంటి కళాకారులు ప్రాచీన సాంస్కృతిక కళలను జీవం పోస్తూ యువత మహిళలకు కోలాటం చెక్కభజన లాంటి కలాలను నేర్పిస్తూ తమ ప్రదర్శనల ద్వారా భారత దేశ ప్రాచీన సాంస్కృతిక కళలను జీవం పోస్తూ ఉత్తమ కోలాటం గురువుగా నంది అవార్డు పొందడం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని రానున్న కాలంలో మరెన్నో విశిష్టత అవార్డులు రాష్ట్ర స్థాయిలో అలంకరించి గొప్ప ఖ్యాతి గడించాలని వారి సేవలను పలువురు కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.



తిరుమల శ్రీవారి సన్నిధిలో కోలాటం వేచిన వెంకటేశ్వర్లు బృందం

## ఇబ్రహీం కుటుంబానికి విద్యుత్ కాంతితో వెలుగు





కలసపాడు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన పి4 పేదరికాన్ని నిర్మూలించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అలాగే బద్వేల్ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు బిస్కే శ్రావణ్ కుమార్ రెడ్డి మంగళవారం ఇబ్రహీం అనే కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. అందులోని భాగంగా ఇబ్రహీం కుటుంబం చాలా సంవత్సరాల నుంచి విద్యుత్ కాంతి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని గమనించి వారి కుటుంబానికి కరెంటు సదుపాయాన్ని కల్పించారు.

## పట్టణంలో బడిబాట కార్యక్రమం





ముద్దనూరు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త:
మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాత బస్టాండ్ కూడాల నుంచి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అవగాహన ర్యాలీ మంగళవారం నాడు చేపట్టారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన వసతులతో, మంచి ఫలితాలతో కూడిన విద్యను అభ్యసించవచ్చునని విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ నాగేశ్వర్ నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుట్ర రాజకీయాలు ఆపాలి

పులివెందుల,ఏప్రిల్ 21, ప్రభాత వార్త :
రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలను రాజకీయంగా వాడుకుంటూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.స్థానిక వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కుట్ర రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు.గత రెండేళ్లలో రాష్ట్రంలో 25 హత్యలు జరిగాయని, వాటిని వేరే వ్యక్తులపై నెట్టే ప్రయత్నం లో చంద్రబాబు సిద్ధహస్తుడని ఆయన పేర్కొన్నారు. రంగా హత్య నుంచి పింగళి దశరథ్ రామ్ హత్య వరకు జరిగిన ఘటనల్లో అసలు నిందితులు ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా దానిని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మోపడం రాజకీయ దురుద్దేశమని విమర్శించారు. సొంత పత్రికల ద్వారా అబద్ధాలను పదేపదే ప్రచారం చేసి నిజంలా చూపించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కడపలో జరిగిన దస్తగిరి హత్య వ్యక్తిగత వివాదం వల్ల జరిగిందని, దానికి రాజకీయాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. అయితే దీనిని రాజకీయంగా మలచడం దురదృష్టకరమని అన్నారు. చనిపోయిన దస్తగిరి వైఎస్సార్సీపీ అభిమాని అని, మంచి వ్యక్తి అని తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి మరియు దస్తగిరి మధ్య ఎటువంటి వైరం లేదని, రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ వస్తే దస్తగిరి అభ్యర్థిగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఘటనను జగన్‌కు అంటించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. జగన్ , అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదని గుర్తు చేశారు. పులివెందుల వంటి ఫ్యాక్షన్ ప్రాంతంలో కూడా వర్గాల మధ్య రాజీ కుదిర్చి అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని తెలిపారు.అలాగే గతంలో జేసీ ప్రభాకర్ రెడ్డి జగన్ నిజాయితీ గురించి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, ఆయన వల్లే తాను మున్సిపల్ చైర్మన్ అయ్యానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. బీటెక్ రవి కూడా జగన్ అనుకుంటే తాను నిలవలేనని చెప్పిన విషయాన్ని పేర్కొన్నారు.దస్తగిరి హత్య కేసులో నిజమైన నిందితులకు కఠిన శిక్ష పడాలని కోరుతూ, అధికార యంత్రాంగం నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పాత రాజకీయ కక్షలు పెట్టుకుని కేసుల్లో ఇరికించవద్దని హెచ్చరిం చారు.మూడేళ్లలో మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం వస్తుందని, అప్పటివరకు అధికారులు నిజాయితీగా పనిచేయాలని సూచించారు. టీడీపీ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్‌లను మంత్రులు చదువుతున్నారని ఆరోపిస్తూ, భవిష్యత్తులో దీని పర్యవసా నాలు ఉంటాయని హెచ్చరిం చారు.ఇప్పటికైనా బురదజల్లే రాజకీయాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని పి.రవీంద్రనాథ్ రెడ్డి సూచించారు.



మీడియాతో మాట్లాడుతున్న పి రవీంద్రనాథ్ రెడ్డి